News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :261 | ఖమ్మం | శుక్రవారం అక్టోబర్ 31, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ట్విట్టర్ దాడి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు
- ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతోందని విమర్శ



:కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు.

వివరాలు 2లో..

## అజారుద్దీన్ మంత్రి పదవికి బీజేపీ బ్రేకులు..
## ఈసీకి ఫిర్యాదు

- మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకునేందుకు సీఎం రేవంత్ యోచన
- ఈ నెల 31న ప్రమాణ స్వీకారం ఉంటుందన్న ఊహాగానాలు
- మంత్రివర్గ విస్తరణను అడ్డుకోవాలని బీజేపీ ప్రయత్నం
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసిన కమలం నేతలు
- విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఈసీకి విజ్ఞప్తి



## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్



- ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- 2025 నవంబర్ 24న బాధ్యతలు స్వీకరించనున్న కొత్త సీజేఐ
- సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా పదవి చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్
- దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్

వివరాలు 2లో..



# ఓరుగల్లు కన్నీరు..
# ఖమ్మం మున్నేరు..

- రెండు నగరాలను ముంచెత్తిన వరద
- 24 గంటలు దాటినా నీళ్లలోనే కాలనీలు
- పునరావాస కేంద్రాలకు ముంపు బాధితులు
- రాష్ట్రవ్యాప్తంగా 12 మంది మృతిబీ నలుగురి గల్లంతు
- 4.47 లక్షల ఎకరాల్లో పంటలు జలార్పణం
- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రైతుల పరిస్థితి దయనీయం





ఓరుగల్లు ఘొల్లుమంది.. ఖమ్మం కుదేలైంది.. ఉమ్మడి నల్గొండ జిల్లా వణికిపోయింది. కందనూలు ప్రాంతం కన్నీరుమున్నీరైంది. ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాలను ఎడాపెడా ముంచెత్తిన మొంథా తుపాను ఫలితమిది. రెండురోజులపాటు కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతాలన్నీ తీవ్ర నష్టాలను చవిచూశాయి. వాగులు, వంకలు పొంగి.. వరద పోటెత్తడంతో అన్ని పంటలు నీటిపాలయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు వర్షాలకు కొట్టుకుపోవడంతో రైతుల దుఃఖం చెప్పనలవి కాకుండా ఉంది. పల్లె, పట్నం తేడా లేకుండా రహదారులన్నీ ధ్వంసమయ్యాయి. చారిత్రక ప్రసిద్ధి పొందిన వరంగల్ నగరాన్ని చుట్టూ ఉన్న చెరువులు, వాగుల వరద చుట్టుముట్టగా.. ఖమ్మం నగరాన్ని మున్నేరు ముంచేసింది. నల్గొండ జిల్లాలో డిండి ప్రాజెక్టు వరదతో వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఇటు ఉమ్మడి నల్గొండ, అటు నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఉన్న నక్కలగండి ప్రాజెక్టు నిర్వాసితుల తండాలు పూర్తిగా జలదిగ్బంధమైపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు, వరదల నేపథ్యంలో జరిగిన దుర్ఘటనల్లో 12 మంది మృతి చెందారు. నలుగురు గల్లంతయ్యారు. సుమారు 4.47 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు అంచనా వేశారు. చాలాచోట్ల రోడ్లు

వివరాలు 2లో..

### ప్రతి ఒక్కరూ ఫీల్డ్‌లో
## ఉండాల్సిందే

- కలెక్టర్, ఎస్పీ మానిటరింగ్ చేయాలి
- దెబ్బతిన్న రోడ్లను మానిటర్ చేయండి
- అవసరమైతే ట్రాఫిక్ డైవర్ట్ చేయాలి
- ధాన్యం సేకరణకు ప్రాధాన్యం ఇవ్వండి
- ధాన్యాన్ని సమీపంలోని ఫంక్షన్ హాల్స్కు తరలించాలె
- ప్రతి కొనుగోలు కేంద్రానికో స్పెషల్ ఆఫీసర్
- వీడియో కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మొంథా తుఫాను నేపథ్యంలో అధికారు లు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఫీల్డ్ లో ఉంటూ సహాయక చర్యల్లో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికీ మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి బాధ్యతలు అప్పగించాలని సూచించారు.అవ సరమైన చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్స్ హాల్స్ కు తరలించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇవాళ జిల్లా కలెక్టర్లలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ.. దెబ్బతిన్న రోడ్లను మా నిటరింగ్ చేయాలని, అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్ట్ చేయాలని సూచించారు. చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లోలెవల్ కల్వర్టుల దగ్గర పరిస్థితులను గుర్తించి స్థానికులను ముందుగానే అలర్ట్ చేయాలని అన్నారు. కలెక్టర్, ఎస్పీ సంయుక్తంగా పరిస్థితినిఎప్పటికప్పుడు తెలుసుకొని సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై పౌరసరఫ రాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు తగినసూచనలు చేయాలన్నారు. ప్రతీ ధాన్యంకొనుగో లు కేంద్రం నుంచి 24 గంటలకు ఒక సారి పరి స్థితిపై కలెక్టర్ కు రిపోర్ట్ అందాలని అన్నారు. రిపోర్టు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## బీహార్‌లో వేడెక్కిన రాజకీయం..

### నిన్న మోదీ ప్రచారం, మొన్న రాహుల్ విమర్శలు



- బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ
- ముజఫర్‌పూర్, ఛప్రాలో రెండు బహిరంగ సభలు
- ఎన్డీఏ కూటమిదే ఘన విజయమని ధీమా
- ఓట్ల కోసం మోదీ ఏ డ్రామా అయినా ఆడతారన్న రాహుల్ గాంధీ
- మహారాష్ట్ర, హర్యానా లాగే బీహార్‌లో ఓట్లు దొంగిలిస్తారని ఆరోపణ
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనున్న పోలింగ్

వివరాలు 2లో..

## 20 మంది పిల్లల కిడ్నాప్.. కాల్పుల్లో నిందితుడి మృతి



- ఆడిషన్స్ పేరుతో పిలిచి బంధించిన రోహిత్ ఆర్యా
- పిల్లల్ని సురక్షితంగా విడిపించిన పోలీసులు


ముంబై: మహారాష్ట్ర ముంబైలోని పొవాయి ఏరియాలో ఒక వ్యక్తి 20 మంది పిల్లల్ని బంధించి తీవ్ర భయాందోళనలు కలిగించాడు. కొందరి నుంచి కొన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్లు పెట్టాడు. రెస్క్యూ ఆపరేషన్?చేపట్టిన పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడి చనిపోయాడు. నిందితుడు మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు విచారణలో తేలింది. రోహిత్ ఆర్యా అనే వ్యక్తి ఆర్ఏ యాక్టింగ్ స్టూడియోలో మూడు, నాలుగు రోజులుగా ఆడిషన్లు నిర్వహిస్తున్నాడు. ఇందులో

వివరాలు 2లో..

## భారత్‌లో పెళ్లిళ్ల సీజన్..

### 45 రోజుల్లో రూ.6.5 లక్షల కోట్ల వ్యాపారం!

- నవంబర్ 1 నుంచి 45 రోజుల పెళ్లిళ్ల సీజన్
- దేశవ్యాప్తంగా 46 లక్షల వివాహాలతో రూ.6.5 లక్షల కోట్ల వ్యాపారం అంచనా
- వెడ్డింగ్ కొనుగోళ్లలో 70 శాతానికి పైగా స్వదేశీ ఉత్పత్తులకే మొగ్గు
- ఈ సీజన్‌లో కోటికి పైగా తాత్కాలిక ఉద్యోగాలు లభించే అవకాశం
- ఒక్క ఢిల్లీ నుంచే రూ.1.8 లక్షల కోట్ల వ్యాపారం అంచనా
- ప్రభుత్వానికి పన్నుల రూపంలో రూ.75,000 కోట్ల ఆదాయం అంచనా



వివరాలు 2లో..



## ముగ్గురు పిల్లల నిబంధనలో జోక్యం చేసుకోలేం

### పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

ముగ్గురు పిల్లలున్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకూడదన్న నిబంధనలో జోక్యం చేసుకోలేమంటూ గురువారం హైకోర్టు స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడమన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు కాదంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థికి ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండకూడదన్న పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21(3)ని కొట్టివేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కంది మండలానికి చెందిన ఉప్పు వీరన్న మరొకరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్

వివరాలు 2లో..

# ఓరుగల్లు కన్నీరు.. ఖమ్మం మున్నేరు..

- మొదటి పేజీ తరువాయి

తెగిపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం లత్తీపూర్ వద్ద ధ్వంసమైన శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి

**చుట్టూ నీరు.. ప్రతి ఇంటా కన్నీరు**

మొంథా తుపాను ప్రభావిత వర్షాలు ప్రధానంగా వరంగల్, ఖమ్మం నగరాలను తీవ్రంగా నష్టపరిచాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని చాలా కాలనీల్లో ఇళ్లలోకి బుధవారమే నీరు చేరగా.. రెండో రోజు కూడా వస్తువులు బురదనీటిలో నానుతూ.. బియ్యం, ఉప్పులు, పప్పులు, దుస్తులు పాడైన పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు నీటిలో నానిపోవడంతో మొరాయిస్తున్నాయి. బుధవారం 45 కాలనీలను వరద నీరు ముంచెత్తగా గురువారం నాటికి 25 కాలనీల్లో ఇంకా నీళ్లు ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వరంగల్-హనుమకొండ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులైన హంటర్ రోడ్డు.. ములుగు క్రాస్ ప్రాంతాల్లో భారీగా వరదనీరు నిలిచిపోవటంతో రాకపోకలు నిలిపేశారు. భీమారం ఏరియా, వడ్డేపల్లి, కేయూసీ 100 ఫీట్ రోడ్డు, కాపువాడ, శివనగర్, పెద్దమ్మగడ్డ, జవహర్‌నగర్, బీఆర్‌నగర్, గాంధీనగర్, సమ్మయ్యనగర్, అలంకార్ కూడలి తదితర ప్రాంతాల్లోని కాలనీల్లో వరదనీరు నిలిచి ఉంది. భద్రకాళి ఆలయానికి వెళ్లే రోడ్డు మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నీట మునిగిన కాలనీల్లో అధికారులు బోట్ల ద్వారా సహాయ చర్యలు చేపట్టారు. 12 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి.. రెండు వేల మందికి ఆశ్రయం కల్పించారు. మంత్రి కొండా సురేఖ, ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ సుధారాణి, ఇరు జిల్లాల కలెక్టర్లు సత్యశారద, స్నేహ శబరీష్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి విశ్వనాథ కాలనీ శివారులో దేవాదుల ప్రధాన కాలువకు గండి పడింది.

**మహోగ్ర మున్నేరు..**

ఖమ్మం నగరంలో మున్నేరు మహోగ్రరూపం దాల్చింది. గరిష్ఠ నీటిమట్టం 41 అడుగులు కాగా.. బుధవారం రాత్రి 19.25 అడుగులకు, గురువారం రాత్రి 26 అడుగులకు పెరిగింది. బొక్కలగడ్డ, మంచికంటినగర్, వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, మోతీనగర్, పంపింగ్‌వెల్ రోడ్డు, నాయుడుపేట, కేబీఆర్‌నగర్, జలగంనగర్, సాయిగణేశ్‌నగర్, రాజీవ్ గృహకల్ప పరిసరాలు ముంపునకు గురయ్యాయి. మున్నేరు ఉద్ధృతి పెరుగుతుండటంతో స్థానికులను అధికారులు ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు తరలించారు. ఖమ్మం నగరపాలిక పరిధిలో నాలుగు, మున్నేరుకు మరోవైపు ఉన్న ఏదులాపురం పురపాలికలో రెండు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో 520 మందికి పైగా పిల్లలు, పెద్దలు ఆశ్రయం పొందారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వర్షాల వల్ల 20 ఇళ్లు పూర్తిగా నేలమట్టం కాగా.. 30 ఇళు పాక్షికంగా కూలిపోయాయి. 15 ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 30 పశువులు మృతిచెందాయి. దేవరకొండ నుంచి కంబాలపల్లికి వెళ్లే మార్గంలో కోరుట్ల గ్రామం వద్ద ఆర్‌అండ్‌బీ రహదారి రెండుగా చీలిపోయి రాకపోకలు నిలిచాయి.

**పలు రహదారుల మూత**

నాగర్‌కర్నూల్ జిల్లాలో వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో పలుచోట్ల రహదారులను మూసివేశారు. శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి 765లోని ఉప్పునుంతల మండలం పరిధిలో లత్తీపూర్ వద్ద డిండి వంతెన రహదారి మంగళవారం రాత్రి పాక్షికంగా దెబ్బతినగా.. బుధవారం ఉదయానికి 100 మీటర్ల మేర కొట్టుకుపోయింది. దీని పునరుద్ధరణకు చర్యలు చేపట్టిన అధికారులు.. వాహనాలను కొండారెడ్డిపల్లి మీదుగా మళ్లించారు. జిల్లాలోని దాదాపు 12 చోట్ల రోడ్లపై నుంచి వరద ప్రవహించింది.

# ముగ్గురు పిల్లల నిబంధనలో జోక్యం చేసుకోలేం

- మొదటి పేజీ తరువాయి

సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్ గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ నిబంధన రాజ్యాంగం కల్పించిన అధికరణ 14, 19(1)(జి), 21లకు విరుద్ధమన్నారు. ఈ నిబంధనను రద్దు చేసి ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కల్పించాలన్నారు. ఈ నిబంధనను ప్రభుత్వం రద్దు చేస్తూ గెజిట్ జారీ చేసిందని, దీనికి గవర్నర్? ఆమోదం లభించలేదన్నారు. వాదనలను విన్న ధర్మాసనం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడమన్నది ప్రాథమిక హక్కు పరిధిలోకి రాదని, ఇదేమీ వృత్తి, వ్యాపారం, ఉద్యోగాల నిర్వహణకు చెందిన ప్రాథమిక హక్కుకు ఉల్లంఘన కాదంటూ సుప్రీం కోర్టు జావెద్ వర్సెస్ హర్యానా కేసులో స్పష్టం చేసిందన్నారు.

ఈ తీర్పు ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం అన్నది ప్రాథమిక హక్కు కాదని, అంతేగాకుండా ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టానికి తీసుకువచ్చిన సవరణను గవర్నరు ఆమోదించకపోవడంతో ఇంకా అమల్లోకి రాలేదన్నారు. ఈ పిటిషన్‌లో హైకోర్టు జోక్యం చేసుకోలేదంటూ పిటిషన్‌ను కొట్టివేసింది.

# అజారుద్దీన్ మంత్రి పదవికి బీజేపీ బ్రేకులు.. ఈసీకి ఫిర్యాదు

తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్నట్లు ప్రచారంలో ఉన్న మంత్రివర్గ విస్తరణకు బ్రేకులు వేసేందుకు బీజేపీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ మేరకు బీజేపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డిని కలిసి, విస్తరణకు అనుమతి ఇవ్వవద్దని కోరారు. వివరాల్లోకి వెళితే, మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల నిర్ణయించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ నెల 31వ తేదీన అజారుద్దీన్‌తో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో బీజేపీ నేతలు అప్రమత్తమయ్యారు. బీజేపీ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి శంకర్ తదితరులు గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయవద్దని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ అభ్యంతరాలను తెలియజేశారు.

# ప్రాణ, ఆస్తి నష్టం బాగా తగ్గించాం

మొదటి పేజీ తరువాయి

ప్రకటిస్తున్నామని సీఎం చెప్పారు. గురువారం సాయంత్రం సచివాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ముఖ్యాంశాలివీ..

'మొంథా తీవ్ర తుపానును ఎదుర్కొనేందుకు రాత్రింబవళ్లు కష్టపడ్డాం. రాష్ట్రంలో గడిచిన 16 నెలల్లో టెక్నాలజీని పక్కాగా తయారు చేశాం. దాని సాయంతో తీవ్ర తుపాను భీభత్సాన్ని ముందే అంచనా వేసి, సమర్థంగా ఎదుర్కొన్నాం. తుపాన్లను రాకుండా ఆపలేం. కానీ సర్వసన్నద్ధంగా ఉండి, సరిగా అంచనాలు వేసి, యంత్రాంగాన్ని నడిపించి నష్టం లేకుండా చేయగలిగే శక్తి మనకు ఉందని చూపించాం. అమరావతి రాజధానిలో ఆర్టీజీఎస్ కేంద్రంలోని కంట్రోల్ రూం నుంచి రాష్ట్రం నలుమూలలను నడపగలిగే స్థాయికి చేరుకున్నాం. సీసీ కెమెరాలు, డ్రోన్లు, శాటిలైట్ ఇమేజ్‌లు, రిజర్వాయర్ల వద్ద ఉన్న సెన్సర్లతో ఎప్పటికప్పుడు కురిసిన వర్షం, కురవబోయే వర్షం అంచనాలతో ముందే పరిస్థితులు అంచనా వేశాం. గతంలో తుపాను తగ్గిన వారం రోజుల వరకు సాధారణ పరిస్థితులు తేలేకపోయేవాళ్లం. ఇప్పుడు తుపాను తీరం దాటిన ఒక్క రోజులోనే రాష్ట్రంలో యథాతథ స్థితిని తీసుకురాగలిగాం. ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనే ఒక మాన్యువల్ తయారు చేశాం. దీన్ని ఇంకా మెరుగుపరుస్తాం. ఈ తుపానులో విద్యుత్తు స్తంభాలు పడిపోతే వెంటనే సరిచేశాం. ఎక్కడ చెట్టు పడిపోయినా వెంటనే తొలగించి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూశాం. ఎక్కడ నీళ్లు నిలిచిపోయినా గుర్తించి వెంటనే తోడించాం' అని చెప్పారు.

**సొంత నమూనాలతోనే కచ్చితమైన అంచనా**

'తుపాను ఈసారి దాగుడుమూతలు ఆడింది. దాని గమనంలో మొదట అంచనాకు, తర్వాత అంచనాలకు మార్పు వచ్చింది. వర్షాలు కూడా తుపాను తీరందాటే చోట కాకుండా నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, బాపట్ల ప్రాంతాల్లో బాగా కురిశాయి. మన నమూనాల ప్రకారం ఆ భారీ వర్షం అంచనాలు ముందే తెలుసుకుని అక్కడా అప్రమత్తం చేశాం. ఎక్కడెక్కడ రిజర్వాయర్లకు ఎంత వరద ప్రవాహం వస్తుందో అంచనా వేసి, అందుకు తగ్గట్లు చర్యలు తీసుకున్నాం.

గ్రామాల్లో మైకులతో ప్రచారం విజయవంతం

డేటా లేక్ తీసుకువచ్చాం. ఆధార్, బయోమెట్రిక్, జియో ట్యాగింగ్ ద్వారా ఆయా ప్రాంతాల్లో ఉన్న కుటుంబాలకు నేరుగా సమాచారం అందించగలిగాం. గ్రామ సచివాలయాలపై ఏర్పాటు చేసిన మైకుల ద్వారా గ్రామాల్లో వాతావరణ హెచ్చరికలు పంపించే ప్రయోగాన్ని మన అధికారులు విజయవంతంగా అమలు చేశారు.

రాబోయే రోజుల్లో ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని రాజధాని నుంచే గ్రామాల్లో ఉన్న మైకుల ద్వారా ప్రచారం చేసే స్థాయికి తీసుకొస్తాం.

**ప్రజలకు భరోసా ఇచ్చాం**

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎన్డీయే లీడర్ నుంచి క్యాడర్ వరకు అందరూ క్షేత్రస్థాయిలో నిలబడి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేశ్, అనిత ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కింది స్థాయి యంత్రాంగాన్ని నడిపించారు. గత ప్రభుత్వంలో పులిచింతల గేటు, గుండ్లకమ్మ గేట్లు, అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయినా పట్టించుకోలేదు. ఈసారి ఒక్కచోట కూడా గేటు పని చేయలేదన్న ఫిర్యాదే రాలేదు. ఇంత సమర్థంగా ప్రభుత్వం పని చేస్తుంటే కొందరు ఫేక్ మనుషులు ఫేక్ పోస్టులతో దుష్ప్రచారం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం వారికి ఇష్టం లేనట్లుంది.

# జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి

- మొదటి పేజీ తరువాయి

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సినీ కార్మికులకు కొత్త వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోనుండడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేనంత హడావుడిగా హైదరాబాద్ వీధుల్లో తిరగడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని కేటీఆర్ తెలిపారు. ఈ ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబితేనే, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## భారత్‌లో పెళ్లిళ్ల సీజన్.. 45 రోజుల్లో రూ.6.5 లక్షల కోట్ల వ్యాపారం!

:దేశంలో పెళ్లిళ్ల సీజన్ మరోసారి ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతాన్ని ఇవ్వనుంది. నవంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే 45 రోజుల వివాహ సీజన్‌లో దేశవ్యాప్తంగా సుమారు 46 లక్షల పెళ్లిళ్లు జరగనున్నాయని, దీని ద్వారా ఏకంగా రూ.6.5 లక్షల కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని ఒక నివేదిక అంచనా వేసింది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ పరిశోధన విభాగమైన సీఆర్‌టీడీఎస్ గురువారం ఈ నివేదికను విడుదల చేసింది. దేశంలోని 75 నగరాల్లో నిర్వహించిన సర్వే ఆధారంగా ఈ వివరాలను వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే పెళ్లిళ్ల సంఖ్యలో పెద్దగా మార్పు లేనప్పటికీ, ఒక్కో వివాహానికి చేసే ఖర్చు గణనీయంగా పెరిగిందని నివేదిక పేర్కొంది. ఒక్క దేశ రాజధాని ఢిల్లీలోనే 4.8 లక్షల వివాహాల ద్వారా రూ.1.8 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా వేశారు. గత పండుగ సీజన్‌లో రికార్డు స్థాయిలో జరిగిన అమ్మకాల తర్వాత వినియోగదారుల్లో పెరిగిన విశ్వాసం, ప్రజల వద్ద పెరిగిన ద్రవ్య లభ్యత, బంగారం వంటి విలువైన లోహాల ధరలు పెరగడం వంటి కారణాలతో ఈసారి వ్యాపారం భారీగా పెరిగిందని %జూ×ు% సెక్రటరీ జనరల్, చాందినీ చౌక్ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. గతేడాది (2024లో) 48 లక్షల వివాహాల ద్వారా రూ.5.90 లక్షల కోట్ల వ్యాపారం జరగ్గా, 2023లో 38 లక్షల వివాహాలకు రూ.4.74 లక్షల కోట్లు ఖర్చు చేశారు.

**స్వదేశీ ఉత్పత్తులకే పెద్దపీట**

ఈసారి పెళ్లిళ్లలో స్వదేశీ ఉత్పత్తుల వాడకం గణనీయంగా పెరగడం ఒక ముఖ్యమైన పరిణామం. పెళ్లికి సంబంధించిన కొనుగోళ్లలో 70 శాతానికి పైగా దుస్తులు, ఆభరణాలు, అలంకరణ వస్తువులు, పాత్రలు వంటివి భారతీయ తయారీవే ఉంటున్నాయని నివేదిక హైలైట్ చేసింది. %జూ×ు% చేపట్టిన "వోకల్ ఫర్ లోకల్ వెడ్డింగ్స్" ప్రచారం మంచి ఫలితాలనిస్తోందని, దీనివల్ల చైనా లైట్లు, కృత్రిమ అలంకరణ వస్తువుల వంటి దిగుమతులు బాగా తగ్గాయని పేర్కొంది. ఈ వివాహ సీజన్ ద్వారా సుమారు కోటికి పైగా తాత్కాలిక, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు సృష్టించబడతాయని ఖండేల్వాల్ తెలిపారు. డెకరేటర్లు, క్యాటరింగ్ సిబ్బంది, పూల వ్యాపారులు, కళాకారులు, రవాణా, హాస్పిటాలిటీ రంగాల వారికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. అలాగే, టెక్స్‌టైల్స్, ఆభరణాలు, హస్తకళలు, ప్యాకేజింగ్ వంటి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (%మీవీజుం%) ఇది పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఈ సీజన్‌లో ప్రభుత్వానికి పన్నుల రూపంలో సుమారు రూ.75,000 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. మొత్తం వ్యాపారంలో ఆభరణాల వాటా 15% ఉండగా, దుస్తులు, చీరల వాటా 10%గా ఉంటుందని తెలిపింది.

## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్ సిఫార్సు మేరకు ఈ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 నవంబర్ 24వ తేదీ నుంచి జస్టిస్ సూర్యకాంత్ నియామకం అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది.

ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ 2025 నవంబర్ 23న 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని తదుపరి సీజేఐగా నియమించే సంప్రదాయం ప్రకారం, జస్టిస్ గవాయ్ తన తర్వాత జస్టిస్ సూర్యకాంత్ పేరును సిఫార్సు చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (2) ప్రకారం రాష్ట్రపతి ఈ నియామకాన్ని ఆమోదించినట్టు కేంద్ర న్యాయ శాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. జస్టిస్ సూర్యకాంత్ భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారు. ఆయన దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగి, 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేస్తారు.

**జస్టిస్ సూర్యకాంత్ నేపథ్యం**

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి, రోహతక్‌లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుంచి 1984లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అదే ఏడాది హిసార్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, మరుసటి ఏడాది చండీగఢ్‌కు మారి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. ఆయన అతి పిన్న వయసులోనే 2000 జులై 7న హర్యానా అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. అక్కడి నుంచి 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జాతీయ న్యాయ సేవల అథారిటీ లో సభ్యుడిగా సేవలందించిన ఆయన, ప్రస్తుతం సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

## బీహార్‌లో వేడెక్కిన రాజకీయం..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అగ్రనేతల పర్యటనలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ నేడు ముజఫర్‌పూర్, ఛప్రాలలో రెండు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా ఎన్డీఏ కూటమి ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ బీహార్‌లో బీజేపీ-ఎన్డీఏ కూటమి సంపూర్ణ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "బీహార్‌లోని నా కుటుంబ సభ్యులే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం కోసం స్వయంగా బరిలోకి దిగారు. ఈ ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ ఉదయం 11 గంటలకు ముజఫర్‌పూర్‌లో, మధ్యాహ్నం 12:45 గంటలకు ఛప్రాలో ప్రజలతో సంభాషించే భాగ్యం నాకు కలుగుతుంది. రాష్ట్రంలోని నా సోదర సోదరీమణులు మరోసారి విజయ శంఖాన్ని పూరిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ముజఫర్‌పూర్‌లో జరిగిన మహాఘట్‌బంధన్ ఉమ్మడి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. "ఆయనకు (మోదీకి) కేవలం మీ ఓటు మాత్రమే కావాలి. ఓట్ల కోసం డ్రామా చేయమంటే చేస్తారు. మీరేమైనా చేయించగలరు. నరేంద్ర మోదీని డ్యాన్స్ చేయమన్నా చేస్తారు" అంటూ రాహుల్ విమర్శించారు. "వారు మీ ఓట్లను దొంగిలించే పనిలో ఉన్నారు. మహారాష్ట్ర, హర్యానాలలో ఎన్నికలను దొంగిలించారు. ఇప్పుడు బీహార్‌లోనూ అదే ప్రయత్నం చేస్తారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇదిలా ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా బుధవారం బేగుసరాయ్, సమస్తిపూర్, దర్భంగాలలో ఎన్డీఏ తరఫున ప్రచార ర్యాలీలు నిర్వహించారు. 2025 బీహార్ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటముల మధ్య నెలకొంది. ఎన్డీఏలో బీజేపీ, జేడీ(యూ), ఎల్‌జేపీ (రామ్ విలాస్) వంటి పార్టీలు ఉండగా, మహాఘట్‌బంధన్‌లో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు ఉన్నాయి. వీటికి తోడు ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ కూడా రాష్ట్రంలోని 243 స్థానాల్లో పోటీ చేస్తోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## 20 మంది పిల్లల కిడ్నాప్.. కాల్పుల్లో నిందితుడి మృతి

మొదటి పేజీ తరువాయి

భాగంగా గురువారం కూడా 10 నుంచి 14 ఏండ్ల వయస్సు ఉన్న దాదాపు 80 నుంచి 90 పిల్లలు ఆడిషన్లకు హాజరయ్యారు. మధ్యాహ్నం వరకు ఆడిషన్స్ నిర్వహించిన రోహిత్ ఆర్యా 20 మంది పిల్లల్ని గదిలో బంధించాడు. కొన్ని విచిత్రమైన డిమాండ్లతో ఒక వీడియో రీలిజ్ చేశాడు. "నేను 20 మంది పిల్లల్ని బంధిస్తున్నాను. నేను టెర్రరిస్టును కాదు. నన్న షూట్ చేయకండి. నాకు డబ్బులు అవసరం లేదు. నావి సింపుల్ డిమాండ్స్. నేను కొద్ది మందితో మాట్లాడాలి. నేను వారి నుంచి కొన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలనుకుంటున్న. నాకు ఈ అవకాశం కల్పించకుంటే పిల్లల్ని చంపేసి.. ఆత్మహత్య చేసుకుంటాను" అని అందులో పేర్కొన్నాడు. అతను పేర్కొన్న పేర్లలో మాజీ మంత్రి దీపక్ కేసర్కర్ కూడా ఉన్నాడు. మూడు గంట్లలో రెస్క్యూ పూర్తి బంధించడంతో తీవ్రంగా భయపడిన పిల్లలు.. తమను రక్షించాలని కిటికీల నుంచి కేకలు వేశారు. దీంతో ఆ బిల్డింగ్? వద్ద ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. అక్కడికి చేరుకున్న పోలీసులు రోహిత్?తో మాట్లాడే ప్రయత్నం చేశారు. అందుకు అతను అంగీకరించకుండా ఎయిర్ గన్‌తో కాల్పులు జరిపాడు. రెస్క్యూ ఆపరేషన్ ?చేపట్టిన పోలీసులు బాత్‌రూమ్ గుండా బిల్డింగ్ లోపలికి ప్రవేశించారు. మరోవైపు ఫైర్ బ్రిగేడ్ సాయంతో కిటికీలు, డోర్ల గ్రిల్స్ కట్ చేశారు. మొత్తం మూడు గంటల్లో రెస్క్యూ ఆపరేషన్? పూర్తి చేశారు. పిల్లలు అందరినీ సురక్షితంగా కాపాడారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. రోహిత్ షూట్? చేయడంతో పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో అతనికి బుల్లెట్లు తగిలాయి. ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ చనిపోయాడు.

# తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 30,**టేకులపల్లి మండలంలోని తంగిళ్ళ తండా గ్రామంలో గురువారం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి మరియు పత్తి పంటలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు గాంధీకి చెందిన వరి పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని సమీక్షించారు. పొలంలో నీరు నిల్వ ఉండటం వల్ల పంట మరింత నష్టానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే నీటి నిల్వను తొలగించి, వరి కోతను త్వరితగతిన చేపట్టాలని రైతులకు సూచించారు. పంట నష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ పత్తి సాగు చేస్తున్న రైతులు పత్తి అనంతరం మునగ సాగు వైపు దృష్టి సారించాలని సూచించారు. మునగ సాగు చేయడం ద్వారా ఇప్పటికే జిల్లాలో చాలామంది రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు, ముఖ్యంగా బోరు సౌకర్యం ఉన్న వారు, సగం భూమిలో ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

కలెక్టర్ రైతులకు సమీకృత వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయం పట్ల సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ, పంటలతో పాటు కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, గేదెల పెంపకం, చేపల పెంపకం, కూరగాయల సాగు వంటి అనుబంధ జీవనోపాధులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం విస్తృతమవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా వ్యవసాయం స్థిరంగా నిలవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుందని ఆయన వివరించారు.

పంట రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతోపాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు జరుగుతుండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రతి రైతు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.


ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏ డి ఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ మరియు సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన విలేఖరి కి ఆర్థిక సహాయం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి , (వెంకటేష్) అక్టోబర్ 30 ,**ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇల్లందు ప్రముఖ దినపత్రిక టౌన్ రిపోర్టర్ కడారి నటరాజ్ కు గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు రూ 5000 నగదు తో పాటు రూ 5 వేల విలువగల నిత్యవసర సరుకులు అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు జహరాభి ,కాపు సురేష్ బాబు , సలీం, వెంకటేష్ యాదవ్ , రవి అను బాబు, వి .వెంకటేష్ మాజీ కౌన్సిలర్ అంకెపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మొలకెత్తిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి రైతులను ఆదుకోవాలి.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 30.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామంలో ఐతరాజు వెంకటమ్మ 6 ఎకరములు వరి పంట కోసి మార్కెట్ లో పోసింది.అకాల వర్షాల వలన ధాన్యం పూర్తిగా తడిసి మొలకెత్తింది.ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ప్రభత్వాన్ని కోరినారు.

## తుఫాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**మొంథా తుఫాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలలో చురుగ్గా పాల్గొనేందుకు ప్రతి మండలానికి కొంత మంది ఆపద మిత్రలను ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణ గతంలో అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 300 మంది యువతకు ఆపదమిత్ర లుగా ఎంపిక చేసి, శిక్షణ ఇచ్చామన్నారు.

ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో గల లోతట్టు ప్రాంతాలైన సారథి నగర్, బొక్కల గడ్డ, అగ్రహారం కాలనీ, వెంకటేశ్వర నగర్, పద్మావతి కాలనీలలో మొంథా తుఫాన్ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రలు బుధ, గురువారాల్లో మున్నేరు లోతట్టు ప్రాంతాల ప్రజలను చైతన్య పరుస్తూ పునరావాస కేంద్రాలకు తరలించుటలో పూర్తిగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు.ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ, జిల్లా అధికారులతో సహాయక చర్యలలో చాలా చురుగ్గా పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.

## మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.....



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పునరావాస కేంద్రాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు
- మున్నేరు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ మరిన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్
- కాల్వొడ్డు వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించి, నయాబజార్ స్కూల్ లోని పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**మొంథా తుపాన్ ప్రభావం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

మొంథా తుపానుతో ఎగువ జిల్లాలో మున్నేరు పరీవాహకంలో భారీ వర్షాలు కురవడంతో మూడవ ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేరకు ఖమ్మం కాల్వొడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహాన్ని గురువారం, నగర మేయర్ పునకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయించి, ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయించి, పలు కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు వాహనాల్లో తరలించినట్లు తెలిపారు. నెమ్మదిగా పెరుగుతున్న మున్నేరు నీటిమట్టం ప్రవాహాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజల సహాయక చర్యలలో భాగంగా నయాబజార్ స్కూల్, నయాబజార్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు కల్పించిన వసతులు, భోజనం నాణ్యత, హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి సమకూర్చిన సౌకర్యాల పై ఆరాతీసారు. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తుపాన్ భారీ వర్షాలతో ఎగువ ప్రాంతంలో నుండి ఉధృతంగా వచ్చే వరదతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 25 అడుగుల మేర ప్రవహిస్తోందని, అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి ఆదేశించారు.

వరద పెరిగినందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఖమ్మం అర్డీవో నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టం అంచనా వేసి పరిహారం అందించాలి : సిపిఐ



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** మొంథా తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాన్ కారణంగా వరి పంటకు జిల్లా వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లిందని రైతులు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ నిండా ముంచిందని -సురేష్ తెలిపారు. నదులు, ఏర్ల పరివాహక ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో మిర్చి ఇతర ఉద్యానవన పంటలకు కూడా నష్టం జరిగిందని నష్టం అంచనాను రూపొందించి తక్షణం పరిహారం ఇవ్వాలన్నారు. పెట్టుబడి జరిగిన పంట నష్టం -ఆధారంగా పరిహారాన్ని నిర్ణయించాలన్నారు. మున్నేరు వరద కారణంగా ఖమ్మం నగరంలో పలు కాలనీలు జలమయమయ్యాయని మున్నేరు బాధిత ప్రజలకు కూడా అంచనాల తర్వాత పరిహారం అందించాలన్నారు.

## గంజాయి మీ జీవితాన్ని నాశనం చేస్తుంది...

- మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన...
- ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ రెహమాన్...
- మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోంది...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 30,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా పై ఏర్పాటు చేస్తున్న అవగాహణ కార్యక్రమ%శీ% 2 టౌన్ సీఐ ప్రతాప్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ రుద్రంపూర్ లో విద్యార్థి విద్యార్థినులకు మాదక ద్రవ్యాల వినియోగం, వాటి వలన కలిగే దుష్పలితాలు చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని, పాలిటెక్నిక్ లో వాసన వస్తుందని మార్చుకోవడం కొరకే చైతన్యం కార్యక్రమం నిరవహిస్తున్నామని అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని, గంజాయి కేసులో పట్టుబడితే ఎంతటివారైనా ఒదిలిపెట్టేదిలేదని ప్రతి ఒక్కరు చైతన్యవంతులై, ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఐ ప్రతాప్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను తెలియచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ప్రమాణంచేపించినారు ఈ కార్యక్రమం లో టుటౌన్ ఎస్ ఐ పాలిటెక్నిక్ ప్రిన్సుల్ సిబ్బంది అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ సాక్ష్యం పై అవగాహన సదస్సు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 30,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల కోసం ఫోరెన్సిక్ సాక్ష్యం పై అవగాహన కార్యక్రమం ఒక జ్ఞాన సమీక్ష శీర్షికతో అవగాహన సదస్సు నవంబర్ 1, 2025 (శనివారం) ఉదయం 10:30 గంటలకు కొత్తగూడెం అడ్వకేట్స్ లైబ్రరీ హాల్‌లో నిర్వహించబడుతోంది. విజయవంతం చేయవలసిందిగా జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ పత్రిక ప్రకటనలో తెలియచేసినారు.

ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్పీ ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతోంది.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గోపికృష్ణ మహిళా కన్వీనర్ సుంకర భానుప్రియ మాట్లాడుతూ నేటి న్యాయవ్యవస్థలో ఫోరెన్సిక్ శాస్త్రీయ సాక్ష్యాలు అత్యంత కీలకమైనవి. న్యాయవాదులు ఈ రంగంలో అవగాహన పెంపొందించుకోవడం ద్వారా న్యాయన్యాయం సాధనలో మరింత సమర్థవంతంగా వ్యవహరించగలరు. ఈ కార్యక్రమం ప్రతి న్యాయవాదికి ఒక కొత్త దిశ చూపుతుంది. అందువల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదులందరూ ఈ అవగాహన సదస్సులో పాల్గొని దీన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం," అన్నారు.

ఈ కార్యక్రమంలో డా. మోహన్ ఎర్రగోళ పి హెచ్ డి , ఫౌండర్ %డ% డైరెక్టర్ %-% ప్రోబ్ ల్యాబ్ ఫోరెన్సిక్, హైదరాబాద్, ప్రధాన వనరుల నిపుణుడిగా పాల్గొని క్రింది అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలతో అవగాహన కల్పిస్తారు:పాలీగ్రాఫిక్ %డ% ఫింగర్‌ప్రింట్ టెస్టులు ,నార్కో విశ్లేషణ,లై డిటెక్షన్

,సంతకం పరీక్ష,డిజిటల్ ఎవిడెన్స్,ఫోరెన్సిక్ ల్యాబ్ విధానాలు,శాస్త్రీయ విశ్లేషణ పద్ధతులు తెలియచేస్తారు.ఈ అవగాహన సదస్సుకు జిల్లా న్యాయమూర్తి పి. వసంత్ ప్రధాన అతిథిగా, అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సారిత విశిష్ట అతిథిగా హాజరుకానున్నారు. ఇతర న్యాయ మూర్తులు, న్యాయవాదులు బార్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా యూనిట్ సభ్యులు అడపాల మహాలక్ష్మి, యండి.సాధిక్ పాషా, ఎర్రపాటి కృష్ణ, యెర్రా కామేష్, అంబటి రమేష్, ఎన్ నరసింహ చారి, ఆడపాల పార్వతి, నీలవేణి, మారపాక రమేష్, దొడ్డా సామంత్, మేకల దేవేందర్, పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్ వడ్లకొండ హరిప్రసాద్, లక్ష్మీ సరిత, అంకుష్ పాష , ఇందిరా ప్రియదర్శిని, బేబీ షామిలి ధరావత్ రాధాకృష్ణ, ఎర్ర శ్రీను, పడిసిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పెబ్బేరు ఫర్టిలైజర్ షాప్ లో చోరీ



**పెబ్బేరు అక్టోబర్30 (సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని మహేష్ ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాప్లో బుధవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. షటర్ తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. కాష్ కౌంటర్లో ఉన్న రూ.5 వేలు నగదు దొంగతనం చేసినట్లు యజమాని శంకర్ తెలిపారు. దొంగతనం చేసి అక్కడే ఉన్న కుండలో నీళ్లు తాగి, మూత్ర విసర్జన చేసిన దృశ్యాలు సీసీ ఫుటేజ్లో రికార్డు అయ్యాయి. షాప్ యజమాని నీలం శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు

# మున్నేరు ముంపు నిర్వాసితులకు మేము అండగా ఉంటాం....తోట గోవిందమ్మ



**సికే న్యూస్ ప్రతినిధి సారథి నగర్:** మొంథా తుఫాను ప్రభావంతో గత 24 గంటల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం నగరంలోని మున్నేరు ఉదృత్తి 26 అడుగులకు చేరి 47, 48 డివిజన్ లోని పద్మావతి నగర్, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ ప్రాంత ప్రజల ఇళ్లలోకి నీరు చేరి దిక్కుతోచని పరిస్థితుల్లో రోదిస్తున్నా ఆ కుటుంబాలను 48వ డివిజన్ కార్పొరేటర్
తోట గోవిందమ్మ రామారావు గార్లు అక్కున చేర్చుకుని ఆకలితో ఉన్న ఆ వందలాది కుటుంబాలకు అన్న ప్రసాదాలు అందించారు.

తదనంతరం తోట గోవిందమ్మ రామారావు గార్లు మాట్లాడుతూ రోజువారి కూలీ చేసుకునే ఈ కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ మున్నేరు ఉదృత్తి వాళ్ల జీవనాన్ని చీకటిమయం చేస్తుందని, వేలాది రూపాయల ఆస్తి నష్టంతో పాటు మానసిక రోదనను కలిగిస్తుందని.

గత సంవత్సరం వచ్చిన భారీ వరదలతో సర్వస్వం కోల్పోయి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఆ కుటుంబాలను మొంథా తుఫానుతో మున్నేరు ఉధృతి మరలా ఆ కుటుంబాలలో చీకటి క్షణాలను మిగిల్చిందని.

ఆ కుటుంబాలకు ఇంటి పెద్దగా మా కుటుంబ సభ్యులతో సహా ఎల్లవేళలా అండగా ఉంటూ వారిని అనుక్షణం తమ కుటుంబ సభ్యులుగానే వారి కష్టాలలో పాలుపంచుకుంటూ రాత్రింబవళ్లు వారికి తోడుగా ఉంటూ తిండి తిప్పలకు దూరమవుతున్న ఆ బాధితులకు గతంలో అందించిన విధంగా ఈరోజు నుంచి వారు క్షేమంగా వారి ఇంటికి చేరుకునే వరకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్న ప్రసాదములు అందించే దిశగా ఏర్పాట్లు చేశామని మీరంతా ధైర్యంగా ఉండాలని మేము మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియపరచి

ఉప్పొంగి ప్రవహిస్తున్న ఆ గంగమ్మ తల్లి శాంతించి అమ్మవారి ఆశీస్సులతో ఆ కుటుంబాలు యధా స్థితిని పొందాలని ప్రార్థిస్తూ ఈ ప్రాంత మహిళలతో కలిసి అమ్మవారికి చీర, జాకెట్, పూలు, కొబ్బరికాయ, పసుపు, కుంకుమలతో కూడిన సారను అందించటం జరిగిందని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో
తోట రమేష్, వంగాల వెంకట్ చేతి, కృష్ణ, బాబా, కిషన్ నాయక్, నిరంజన్, కునుపూరి మహేష్ కునుపూరి మధు రవీందర్, వీరేందర్, మాధవరావు, లింగా రెడ్డి, ప్రాంత యువత, మహిళలు పాల్గొన్నారు

# వివాదానికి దారి తీసిన ప్రేమ వివాహం.!




**సి కె న్యూస్ ప్రతినిధి బాజావతాతిరాం నాయక్ వ్యూహానికి దారి తీసిన** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో గల ప్రేమ వివాహం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఉద్రిక్తతకు దారి తీసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని అన్నారపాడు గ్రామానికి చెందిన మేజర్ అమ్మాయి, జూలూరుపాడు కు చెందిన అబ్బాయి ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరు మేజర్లు కావడంతో తమకు రక్షణ కల్పించాలని పోలీస్ స్టేషన్ ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న అమ్మయి బందువులు చాలా మంది రావడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అయితే పోలీసులు వారు మేజర్ లు కావడంతో పోలీసులు రక్షణ కలిపిస్తామన్నారు. యువతి బందువులు , గ్రామస్తులు యువతిని తమకు అప్పజెప్పాలని కోరడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసున్న కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కు చేరుకుని వివాదాన్ని సర్దుమనగేలా చేశారు. ఈ సందర్భంగా చంద్రుగొండ, సుజాతనగర్, కొత్తగూడెం సిఐ, ఎస్సై లు వచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ యువతి, యువకులు మర్లు కావడంతో రక్షణ కల్పించడం జరిగిందని, పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపడతాం అని తెలిపారు.

# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి.....




- సీఎం రేవంత్ రెడ్డి
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు
- తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు
- 24ఐ7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం :** మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు.

ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు.

మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉదృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని, రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు.

వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్
మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు.

ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా విద్యుత్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు డిస్కం అధికారులు తీసుకోవాలని, తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 33/11 కేవి సబ్ స్టేషన్, 33 కేవి, 11 కేవి లైన్లను ఇప్పటికే 75 శాతం వరకు మరమ్మత్తు చేసి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు అందుబాటులో ఉన్న నిధులు వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు.

నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అధికంగా అందుబాటులో పెట్టాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల అంచనాల కంటే రెట్టింపు వర్షాలు పడ్డాయని, రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్ళి పంట నష్టం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యం ఈ రోజే వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ లో లెవల్ కల్వర్ట్ దగ్గర పోలీసు భద్రత ఏర్పాటు చేసి ప్రయాణాలు అడ్డుకోవాలని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు.

ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ సంబంధించి దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలను వీలైనంత మేరకు పునః ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న కాల్వలు, తెగిపోయిన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నష్టం అంచనాలను తయారు చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరం పరిధిలో మున్నేరు నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో 90 కుటుంబాల పరిధిలో 227 సభ్యులను పునరావాస కేంద్రాలకు తరలించి అవసరమైన ఆహారం, పారిశుధ్యం, వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఆస్తి నష్టం, ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. తుపాన్ వల్ల 24 రోడ్లపై నీటి ప్రవాహం రావడం వల్ల రాకపోకలు నిలిపి వేసామని అన్నారు. జిల్లాలో ఉన్న చెరువులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సిపిఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు బాధితుల కంటే పార్టీ భవనాలకే ప్రాధాన్యమా?

- మున్నేరు వరద ప్రభావితుల గోడును వినండి.
- తుఫాన్‌తో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోండి.
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** మున్నేరు తీరాన నివసించే పేద ప్రజల గుడిసెలు వరద నీటిలో మునుగుతుంటే, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, అధికార పార్టీ మంత్రులు మాత్రం తమ పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములను ఆగమేఘాలమీద కేటాయించుకోవడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం నాడు ఖమ్మం నగరంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా, మీ పార్టీ కార్యాలయాలకు ఇండ్ల స్థలాలు కాదు... ముందుగా మున్నేరు నిర్వాసితులకు స్థలాలు ఇవ్వండి" అంటూ ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

మున్నేరు వరదలతో ప్రజలు ప్రతి ఏటా తమ ఆస్తులను కోల్పోతున్నా, ప్రభుత్వాలు వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మంత్రులు తమ పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములు తీసుకుంటున్నారని, కానీ ఈ నిర్వాసిత ప్రజలకు ఒక్క ఇల్లు స్థలం కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## రిటైనింగ్ వాల్ పనుల జాప్యంపై ప్రశ్న

మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పేరుతో రూ. 150 కోట్ల ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, అది నేటికీ పూర్తి కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 650 కోట్ల నుండి రూ. 1200 కోట్లకు పెంచడాన్ని ఆయన ప్రశ్నించారు. కేవలం వ్యయాన్ని పెంచుకోవడమే తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం పేదలను వారి స్థలాల నుండి తరిమివేసి, నేటివరకు వారికి పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వ దుర్వ్యవస్థకు నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు.

ప్రభుత్వం తక్షణమే వరదలతో ఆస్తులు కోల్పోయిన ప్రజలకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వందలాది కుటుంబాలు ముంపు ప్రాంతంలో భీతితో జీవనం సాగిస్తున్నారని, వారి కన్నీళ్లను ప్రభుత్వం తుడవకపోతే ప్రజల తీర్పు తప్పదని ఆయన హెచ్చరించారు.

## రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలిలి

మున్నేరు బాధితుల సమస్యలతో పాటు, ఇటీవల సంభవించిన ముంథా తుఫాన్ (తుఫాను) వల్ల జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించి, పంట రుణాలను మాఫీ చేయాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల నష్టం కేవలం ఆర్థికంగానే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే స్థాయిలో ఉందని, వారిని ఆదుకోవడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు.

ఈ సందర్భంలో, పునరావాస కేంద్రాల ఏర్పాటు, ఆహారం, వైద్య సేవల విషయంలో అధికారులు సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. అయితే, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయాలు లేకపోవడం వల్లనే బాధితుల భవిష్యత్తు ఇంకా అంధకారంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ పర్యటనలో బిజెపి నాయకులు అల్లిక అంజయ్య, దారా మల్లేశ్వరి, వీరవెల్లి రాజేష్, జ్వాల నరసింహారావు, కొణతం లక్ష్మీనారాయణ, ఆర్ వి ఎస్ యాదవ్, రుద్ర గాని మాధవ్, రీగన్ ప్రతాప్, దాసు, వల్లెపు రాము, వేముల వెంకటేష్ , శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

## ఏకధాటిగా పడుతున్న వానలు

### 11 జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటన

బంగాళాఖాతంలో ఏర్పడిన మొథా తుపాను ఆంధ్రప్రదేశ్‌లో సృష్టించిన అల్లకల్లోలం ఇంకా కొనసాగుతూనే ఉంది. తుపాను వాయుగుండంగా మారి తెలంగాణ వైపు వెళ్లిపోయినా వర్షాల ప్రభావం ఏ మాత్రం తగ్గలేదు. పలు జిల్లాల్లో వానలు దంచి కొడుతున్నాయి. అందుకే అప్రమత్తమైన అధికారులు పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచిస్తున్నారు. ఫ్లాష్‌ఫ్లడ్‌కు అవకాశం ఉందని అంటున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, కృష్ణా, మచిలీపట్నం జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ఇంకా 24 గంటల పాటు తుపాను ప్రభావం ఉంటుందని అంటున్నారు. జోరు వానలు, అకస్మాత్తుగా కుండపోత వర్షాలు పడతాయని హెచ్చరిస్తున్నారు. రిస్క్ తీసుకోవద్దని అధికారులు చెబుతున్నారు. అవసరం అయితే కానీ ఎవరూ బయటకు రావద్దని హితవు పలుకుతున్నారు. మత్స్యకారులు కూడా వేటకు వెళ్లొద్దని వార్నింగ్ ఇచ్చారు. తీవ్ర ప్రభావం ఇవాళ రేపు ఉంటుందని తర్వాత నార్మల్ వర్షాలు పడతాయని అంచనా వేస్తున్నారు. భారీ వర్షాలకు ఇప్పటికే పలు నదులు, వాగులు వంకలు పొంగుతున్నాయి. దీని కారణంగా రాష్ట్రంలోని పలు రిజర్వాయర్లు నిండుకుండలను తలపిస్తున్నాయి. పులిచింతల రిజర్వాయర్ కు వరద ఇన్ ఫ్లో 5లక్షల వరుకు చేరే అవకాశం ఉన్నందున ముందుగానే దిగువకు 4.9లక్షల క్యూసెక్కులు నుంచి 5.5 లక్షల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేయడానికి సిద్ధమవుతున్నారు. దీని వలన ప్రకాశం బ్యారేజి నుంచి వరద నీటిని దిగువకు విడుదల చేస్తారు. లోతట్టు ప్రాంత లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ఇది మరింత తీవ్రంగా ఉంది. చాలా ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఇంకా చాలా గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయి. విద్యుత్ పునరుద్ధరణకు అధికారులు వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. వర్షాలు కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. చెరువులు వాగులు పొంగుతున్నాయి. ఒక్క నెల్లూరు జిల్లాలోనే వంద కోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మిగతా జిల్లాల్లో కూడా తుపాను అంచనాలు వేయడంలో అధికారులు తలమునకలై ఉన్నారు. వర్షాలు లేని వరద ముంపు ఎక్కువగా లేని ప్రాంతాల్లో అంచనాలు షురూ చేశారు. వాన గండం పొంచి ఉండటంతో ఇంకా సహాయక శిబిరాలను కంటిన్యూ చేస్తున్నారు. అక్కడ ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అధికారులు చేస్తున్నారు.

తుపాను తీవ్రతను ముందుగానే అంచనా వేసిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2వేలకుపైగా శిబిరాలను ఏర్పాటు చేసింది. దాదాపు రెండు లక్షల మందిని అక్కడకు చేర్చింది. వారికి ఆహారం, పాతిక కేజీల బియ్యం, మూడు వేలరూపాయల నగదు, నిత్యావసర సరకులు ఇచ్చారు. వారం రోజులుగా వేటకు వెళ్లని కుటుంబాలకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు, నగదు కూడా అందజేయనున్నారు. ముందు జాగ్రత్తలు తీసుకోవడంతో పెను ప్రమాదం నుంచి బయటపడ్డామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లేకుంటే భారీ ప్రాణ నష్టాన్ని చూడాల్సి వచ్చేదని పేర్కొన్నారు.

## కల్తీ లడ్డూ ప్రసాదంలో కొత్త ట్విస్ట్

### తొలిసారి రాజకీయాలతో సంబంధం ఉన్న వ్యక్తి అరెస్టు

తిరుమల శ్రీనివాసుడి లడ్డూ ప్రసాదంలో వాడేందుకు కల్తీ నెయ్యి సరఫరా అయ్యిందనే కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బుధవారం జరిగిన అరెస్టుతో ఇందులో కీలక వ్యక్తులను కూడా విచారిస్తారనే ప్రచారం జోరందుకుంది. అరెస్టు అయిన వ్యక్తి టీటీడీ మాజీ ఛైర్మన్‌కు మాజీ పీఏ అరెస్టు కావడంతో ఈ వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందనే ఆసక్తి అందరిలో నెలకొంది. వైసీపీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా అయ్యిందని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకుంది. కోర్టు ఆదేశాల మేరకు సిట్ ఏర్పాటు చేశారు. ఈ దర్యాప్తు బృందం ఇప్పటికే పలు కంపెనీలకు చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించింది. ఇన్ని రోజులు సైలెంట్‌గా విచారణ సాగుతున్న కేసు ఇప్పుడు మరో మలుపు తిరిగింది. ఇప్పటి వరకు రాజకీయాలకు నేరుగా సంబంధం లేని వ్యక్తులను మాత్రమే అరెస్టు చేసి విచారించారు. ఇప్పుడు తొలిసారిగా రాజకీయాలతో సంబంధం ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్, రాజ్యసభ ఎంపీ, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వద్ద పీఏగా పని చేసిన అప్పన్ననను సిటి బృందం బుధవారం రాత్రి అదుపులోకి తీసుకుంది. విజయనగరానికి చెందిన అప్పన్న వైవీ సుబ్బారెడ్డి వద్ద 2014 నుంచి 2024 వరకు పీఏగా పని చేశారు. ఆయనే ఢిల్లీలో ఏపీ భవన్‌లో ప్రోటోకాల్ ఓఎస్డీగా కూడా విధులు నిర్వర్తించారు. వైసీపీ వ్యవహారాలు చక్కబెట్టిన వ్యక్తిని ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో అరెస్టు చేయడం సంచలనంగా మారింది. అప్పన్నను ఇప్పటికే సిట్ అధికారులు రెండుసార్లు విచారించారు. ఆ విచారణలో ఆయన సమాధానాలు సరిగా చెప్పలేదని అధికారులు చెబుతున్నారు. మరోసారి విచారణకు పిలుస్తారనే క్రమంలో అప్పన్న హైకోర్టును ఆశ్రయించి సిట్ విచారణపై స్టే తెచ్చుకున్నారు. అయితే దీనిపై సిట్ అధికారులు సుప్రీంకోర్టుకు వెళ్లి విచారణ సాగేలా వాదనలు వినిపించారు. కోర్టు సిట్‌కు అనుకూలంగా నిర్ణయం వెల్లడించింది. దీంతో విచారణ తిరిగి ప్రారంభించిన అధికారులు రెండు రోజుల నుంచి అప్పన్నను తిరుపతిలో ప్రశ్నిస్తున్నారు. ఆయన సరిగా సమాధానం చెప్పడం లేదని రాత్రి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. సుబ్బారెడ్డితో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకోవడంతో తర్వాత ఏం జరగబోతోందనే ఆసక్తి నెలకొంది. సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే తిరుమలకు మూడు కంపెనీల నుంచి కల్తీ నెయ్యి సరఫరా అయ్యిందని సిట్ ఆరోపిస్తోంది. ఇప్పటికే ఆయా కంపెనీల ప్రతినిధులను విచారించారు. ఇప్పుడు అప్పన్నను కూడా కస్టడీకి తీసుకొని విచారిస్తారు. దీంతో ఆయన చెప్పే విషయాలు ఆధారంగా సుబ్బారెడ్డిని కూడా విచారిస్తారా అనే అనుమానం అందరిలో ఉంది. ముందు అప్పన్నను కస్టడీలోకి తీసుకున్న తర్వాత కీలక పరిణాలు జరుగుతాయని అంటున్నారు.

## పాత బస్తీలో దారుణం

### అర్ధరాత్రి యువకుడిపై కత్తులతో దాడి.. హత్య

బండ్ల గూడ పోలీసు పరిధిలోని ఘౌస్నగర్లో బుధవారం అర్ధరాత్రి ఒక పాన్షాప్ యజమాని మొహ్సిన్ (35) ను గుర్తు తెలియని నలుగురు దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేశారు. సమాచారం అందుకున్నబండ్లగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత విభేదాలు, వ్యాపార వివాదం లేదా పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగిఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదించే బాధ్యత మంత్రి కిషన్ రెడ్డి తీసుకోవాలి

**సీఎం రేవంత్ రెడ్డి బీసీ బిల్లు కోసం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలి**

**నవంబర్ రెండు తర్వాత ఉద్యమంతో రాష్ట్రంలో భూకంపం సృష్టిస్తాం**

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

**జయశంకర్ భూపాలపల్లి :** అంబర్ పేట నుండి మూడుసార్లు శాసనసభ్యునిగా, సికింద్రాబాద్ నుండి రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని బీసీలు గెలిపించారని, ఇప్పుడు గెలిపించిన బీసీల రుణం తీర్చుకోవాలంటే కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే బాధ్యత కిషన్ రెడ్డినే తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అంబర్ పేట నియోజకవర్గంలోని బీసీలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆయనకు అండగా ఉన్నారని, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి బీసీ నేత బండా దత్తాత్రేయ తన సీటును త్యాగం చేసి కిషన్ రెడ్డికి కేటాయించారని, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీలు మరొకసారి కిషన్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి పార్లమెంట్ సభ్యునిగా గెలిపించారని తద్వారా వారు రెండుసార్లు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా బీసీల మద్దతుతోని అయ్యారని వేముల మహేందర్ గౌడ్ గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు..బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర బంద్ నిర్వహించి లక్షలాది మంది రోడ్లమీదకి వచ్చి ఆందోళన చేపడుతున్నారని ఇలాంటి సమయంలో ఈ అంశాన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని, విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల కూటాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని.. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించే బాధ్యత కిషన్ రెడ్డినే తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఎన్నికలలో ఆయన రాజకీయ ఎదుగుదలకు అండగా ఉన్న బీసీల రిజర్వేషన్ల బిల్లుకు ఆమోద ముద్ర వేయించి బీసీల రుణం తీర్చుకోనే అవకాశం కిషన్ రెడ్డికి వచ్చిందని, ఇది ఆయన ఉపయోగించుకోవాలని మహేందర్ గౌడ్ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించడానికి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ జరపాలని, ఒకవేళ ప్రధాని, సీఎం నేతృత్వంలోని అఖిల పక్షానికి సమయం ఇవ్వకపోతే ప్రధాని నివాసం ఎదుట వంట వార్పు కార్యక్రమం నిర్వహించి బీసీల నిరసనను దేశం మొత్తం చూసేలా సీఎం నిర్ణయం తీసుకోవాలని మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. నవంబర్ 2న హైదరాబాదులో కళింగ భవన్ లో బీసీ జేఏసీ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను బీసీ జేఏసీ రాష్ట్ర నాయకత్వం ప్రకటిస్తుందని, బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భూకంపం సృష్టించైన 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామనే నమ్మకం ఉందని మహేందర్ గౌడ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం గత 18న ఇచ్చిన రాష్ట్ర బంద్ విజయవంతం అయ్యిందని, బీసీ బంద్ ద్వారా బీసీల డిమాండ్ ను బలంగా వినిపించ గలిగామని, కేంద్రంలో ఉన్న బిజెపిని, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకురావడానికి బీసీలంతా ఐక్యమత్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాలం చెల్లిపోతున్న కాంగ్రెస్ గ్యారంటీలు

**హైదరాబాద్, అక్టోబరు 30,**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయంలో ఐదు గ్యారంటీలు కీలక పాత్ర పోషించాయి. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పి ఇక్కడ కూడా అవే హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన రోజే ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. తర్వాత రూ. రెండు లక్షల రుణమాఫీని అమలు చేశారు. దానిపైనా విమర్శలు ఉన్నాయి. ఇక ఎలాంటి గ్యారంటీని అమలు చేయలేదు. సమీప కాలంలో అమలు చేస్తామని కూడా చెప్పలేకపోతున్నారు. దీంతో ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ' గ్యారంటీలు' హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. 025 అక్టోబర్ నాటికి, ఈ హామీల్లో కీలకమైనవి అమలు కావడం లేదు. బడ్జెట్ 2025-26లో రూ.56,084 కోట్లు ఈ గ్యారంటీలకు కేటాయించినప్పటికీ, పూర్తి అమలు లేకపోవడంపై %దీ=హా, దీజ్రీ%లు తీవ్ర విమర్శలు గుప్పించాయి. కాంగ్రెస్ మేనిఫెస్టో 'అభయ హస్తం'లో ప్రకటించిన గ్యారంటీల్లో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం ఉన్నాయి. ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. కానీ లబ్దిదారులు ఎంత మంది ఉన్నారో ఇప్పటి వరకూ ప్రకటించలేదు. రూ. 2 లక్షల రుణమాఫీకి రూ.20,617 కోట్లు ఖర్చు చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది.



మహిళలకు %=ఇజ% బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలవుతోంది. ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల సహాయం చాలా కొద్ది మందికి ఇచ్చారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 నెలవారీ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఆ పథకం అమలు గురించి ఆలోచిండం లేదు. విద్యార్థులకు విద్యా భరోసా కార్డు (రూ.5 లక్షలు), ఉద్యోగ శిక్షణకు రూ.4,000 స్టైపెండ్ అమలు కాలేదు చేయూత పథకం కింద సామాజిక పెన్షన్లు పేదలకు రూ.4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. సామాజిక సంక్షేమం, విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం, మహిళలు, యువత వంటి విభాగాల్లో చాలా హామీలు మేనిఫెస్టోలో 'బంగారు తెలంగాణ'కు సంబంధించి, ముఖ్యంగా మహిళలు, పెళ్లి, బంగారం సహాయం వంటి 'బంగారుతల్లి ' వంటి స్కీమ్‌లు ఉన్నాయి. పేద కుటుంబాల్లో కలిగిన బాలికలకు పెళ్లికి 10%స్త్ర% బంగారం ం రూ.1 లక్ష సహాయం ఇస్తామన్నారు. అంబేద్కర్ అభయ హస్తం కింద %బాజ/రు% కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని చెప్పారు. రెండేళ్లుఅవుతున్నా.. ఇప్పటికీ అమలు చేయడం లేదు. గ్యారంటీలతో పాటు ఇంకా చాలా హామీలు ఇచ్చారు. కళ్యాణమస్తు కింద .. తులం బంగారం ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు.కానీ ఇవ్వడం లేదు. పేదలు ఎదురు చూసే అత్యంత ముఖ్యమైన పథకం.. పెన్షన్లు. ఏపీలో పెన్షన్లు పెంచడంతో తమకూ పెంచుతారని చాలా మంది ఎదురు చూస్తున్నారు. మహిళలకు ఇస్తామన్న రెండున్నర వేలు.. అలాగే ఆటోడ్రైవర్లకు సాయం వంటివి నేరుగా పేదలకు లింక్ అయి ఉన్నాయి. ఇతర పథకాల విషయంలో ఏమో కానీ వీటి అమలు కోసం.. వారు ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల పాలన విజయవంతం అయిందని సంబరాలు చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. కానీ ఇలాంటి కీలక పథకాల అమలు విషయం ఈ సంబరాల్లో కచ్చితంగా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

# గరం...గరంగా పాలకుర్తి పాలిటిక్స్

**వరంగల్, అక్టోబరు 30, :** ఎర్రబెల్లిని ఓడించి యశస్వినీరెడ్డికి పట్టం కట్టిన పాలకుర్తి. పాలకుర్తి నియోజకవర్గంలో పాలిటిక్స్ గరం గరంగా నడుస్తున్నాయి. అధికార%ౌా% ప్రతిపక్ష పార్టీల మధ్య జరగాల్సిన పోటాపోటీ రాజకీయాలు స్వంత పార్టీలోనే జరుగుతున్నాయి. అధికార హస్తం పార్టీ నేతలు రెండుగా చీలిపోయి ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారట. దీంతో నియోజకవర్గ అభివృద్ధి మాట పట్టించుకునేవారు లేరని స్థానికులు అసంతృప్తికి లోనవుతున్నారట. ఎర్రబెల్లిని ఓడించి యశస్వినీ రెడ్డికి పట్టం కట్టిన పాలకుర్తి ప్రజలు సంక్షేమం, అభివృద్ధిలో నియోజకవర్గం దూసుకుపోతుందని భావించారట. ఝాన్సీ రెడ్డి, యశస్వినీ రెడ్డిలు రాజకీయాలకు కొత్త కావడంతో%ౌా%. పార్టీలను పక్కనబెట్టి డెవలప్మెంట్ పైనే దృష్టి పెడతారని ఆశపడ్డారట. అయితే ఇప్పుడు తమ పరిస్తితి పెనం నుండి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన చెందుతున్నారట. సొంత నిధులు ఖర్చు పెట్టైనా అభివృద్ధి చేస్తామని హామీలు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆమె అత్త ఝాన్సీ రెడ్డి నియోజకవర్గాన్ని మోడల్ గా నిలుపుతామని ప్రజలకు ప్రామిస్ చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను సొంత నిధులు ఖర్చు పెట్టైనా పూర్తి చేస్తామని హామీల వర్షం గుప్పించారు. కానీ నెలల గడుస్తున్న కొద్దీ%ౌా%మాటలు తప్ప, అభివృద్ధి బాటలు కనిపించట్లేదట. నియోజకవర్గంలో అభివృద్ధి జరగట్లేదని స్వంత పార్టీ నేతలే తమ ఎమ్మెల్యేపై మండిపడుతున్నారట. కొంతమంది నేతలు ధైర్యం చేసి ప్రజలకిచ్చిన హామీల మాటేమిటని అడిగితే%ౌా%.పార్టీ నుండి వెలివేసి..మాతో పెట్టుకుంటే నిప్పుతో పెట్టుకున్నట్లే అంటూ సినిమా డైలాగులు చెప్తున్నారట. గోదాంల నిర్మాణాలపై కాంగ్రెస్ నాయుకుడు ఫైర్. ప్రస్తుతం దేవరుప్పుల మండలంలో 5కోట్ల రూపాయల నిధులతో గోదాంల నిర్మాణానికి ప్రభుత్వం సంకల్పించింది. అయితే ప్రభుత్వ స్థలంలో అందరికీ అందుబాటులో ఉండే చోట నిర్మాణాలు చేయాలని సొంత పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. దేవరుప్పుల శివారులోని మనుపాడ్ గుట్టలను తొలగించి గోదాంల నిర్మాణం చేయాలని కొందరు నేతలు సూచిస్తున్నారు. అయితే పర్యావరణానికి హాని జరిగేలా%ౌా%గుట్టలను తొలగిస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ నాయకుడు పెద్ది కృష్ణమూర్తి ఫైర్ అయ్యారు. దీంతో ఆగ్రహానికి లోనైన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మరో సినిమా డైలాగ్ అందుకున్నారట. గ్రామస్తుల నిర్ణయం చెప్తే%ౌా%ఈ డైలాగులు ఏంటని కాంగ్రెస్ శ్రేణులే విస్తుపోయారట. ప్రజల సంక్షేమం కోసం మాట్లాడితే వార్నింగ్ ఇస్తున్న అత్త ఝాన్సీ. గత కొద్ది నెలలుగా నియోజకవర్గ వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలని నిరసనలు జరుగుతున్నాయి. ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్రూంలు పంపిణీ చేయాలని కొంతమంది హస్తం పార్టీ నేతలే పట్టుబడుతున్నారట. ఇలా ప్రజల సంక్షేమం కోసం ఆలోచించి మాట్లాడితే%ౌా%.తమతో పెట్టుకుంటే నిప్పుతో పెట్టుకున్నట్లే అంటూ తమ చుట్టూ ఉన్న నేతలకే వార్నింగ్స్ ఇస్తున్నారట ఎమ్మెల్యే అత్త ఝాన్సీ రెడ్డి. అభివృద్ధిని పట్టించుకోవడం లేదని స్థానికుల అసంతృప్తి. నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్ల పరిస్తితి అధ్వాన్నంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఖమ్మం హైవే ప్రతిరోజూ ప్రమాదాలతో రక్తసిక్తంగా మారుతోంది. సమస్యలు చెప్పుకుంటే మళ్ళీ సినిమా డైలాగులు చెప్తారేమోనని సైలెంట్ గా బాధలు అనుభవిస్తున్నారట నియోజకవర్గ ప్రజలు. రాజకీయాలకు అతీతంగా తమ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎర్రబెల్లిని ఓడిస్తే%ౌా% అభివృద్ధి సంక్షేమం దేవుడెరుగు సమస్యలు చెప్పుకుంటే రీసౌండ్ లో డైలాగులు వినాల్సి వస్తుందని లోలోపలే మదన పడుతున్నారట పాలకుర్తి ప్రజలు. అభివృద్ధిలో దూసుకెళ్తామనుకున్న ఆశలన్నీ అడియాసలైనట్లేనని తలలు పట్టుకుంటున్నారట నాయకులు.




# ఎంజీఎంలో ఏం జరుగుతోంది...

**వరంగల్, అక్టోబరు 30,** వైద్యులను ప్రాణదాతలు అని పిలుస్తుంటారు. కనిపించే దేవుళ్ళుగా రోగులు కొలుస్తుంటారు. అటువంటి గొప్ప పేరు ఉన్న వైద్యులు రోగులకు చికిత్స అందించి.. ఇంకా మంచి పేరు తెచ్చుకోవాల్సి ఉండగా.. చికిత్సను పక్కనపెట్టి దోపిడికి పాల్పడుతున్నారు. అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల విభాగంలో అతిపెద్దదైన ఎంజీఎం లో అవినీతి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల ఈ ఆసుపత్రిలో ఒకటే ఆక్సిజన్ సిలిండర్ ను ఇద్దరు చిన్నారులకు పెట్టడం చర్చకు దారి తీసింది. దీనిపై మీడియాలో ప్రముతంగా వార్తలు రావడంతో వైద్య శాఖ మంత్రి ఎంజీఎం పై చర్యలు తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే అందులో నిజం లేదని తర్వాత తేలింది.. ఇటీవల ఎంజీఎం లో రోగులపై సెక్యూరిటీ గార్డ్ లు దాడి చేశారు. ఆ దాడికి సంబంధించిన దృశ్యాలు కూడా మీడియాలో విపరీతంగా కనిపించాయి. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం..


మీడియాలో ప్రముఖంగా రావడంతో ఎంజీఎం సూపరిండెండెంట్ పై చర్యలు తీసుకున్నది.ఈ సంఘటన తర్వాత ఎంజిఎం లో ఓ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఎంజీఎం లో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల రెండు కోట్ల నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఆరోగ్యశ్రీ నిధులు స్వాహా కావడంతోపాటు టెండర్లు వేయకుండానే స్టేషనరీ కొనుగోలు చేసినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఆస్పత్రి వర్గాలలో చర్చకు దారితీస్తోంది. ఎంజీఎం లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల్లో ఒకరు ఈ అవినీతి వ్యవహారాన్ని మీడియాకు లిక్ చేసినట్టు తెలుస్తోంది. ఓ వర్గం ఎంజీఎంలో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తోందని.. పై అండలు చూసుకుని అడ్డగోలుగా దోపిడీ చేస్తోందని మరో వర్గం ఆరోపిస్తోంది. మరో వర్గానికి చెందిన ఉన్నతాధికారి మీడియాకు లింకులు ఇవ్వడంతో ఈ వ్యవహారం బయటికి వచ్చింది.

ఈ కుంభకోణంపై విజిలెన్స్ విచారణ చేపడితే నిజాలు బయటపడతాయని తెలుస్తోంది. ఎంజీఎం కొత్త బాస్ దీనిపై దృష్టి పెడితే బాగుంటుందని రోగులు అంటున్నారు.ఇటీవల కాలంలో సెక్యూరిటీ గార్డులు కూడా రోగులపై దాష్టీకాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెక్యూరిటీ గార్డులు పై అండదండలు తీసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని విమర్శలున్నాయి.. కొత్త బాస్ సెక్యూరిటీ గార్డుల వ్యవహార శైలి పట్ల దృష్టి సారించాలని.. వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు. వైద్య సేవల విషయంలో పారదర్శకతను పెంపొందించాలని కోరుతున్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# కాలేయమెందుకు చేతులెత్తేస్తుంది?

మద్యం, మందులు, జంక్‌ఫుడ్.. ఇలాంటివాటితో కాలేయాన్ని రోజూ సవాల్ చేస్తూనే ఉంటాం. అయినా కూడా తమాయించుకుంటుంది. దెబ్బతింటే తనకు తానే మరమ్మతు చేసుకుంటుంది. అలాగని మరీ అతిగా, ఎక్కువకాలం మద్యం తాగితే మాత్రం తిరిగి కోలుకునే శక్తిని కోల్పోతుంది. 'ఇక మరమ్మతు కాలేను బాబోయ్' అని చేతులెత్తేస్తుంది. ఇలాంటి స్థితి ఒకటి ఉంటుందని శాస్త్రవేత్తలకు చాలాకాలంగా తెలుసు. కానీ దీనికి కారణమేంటన్నదే తెలియదు. శాస్త్రవేత్తలు తాజాగా దీని గుట్టునూ విప్పారు. మద్యం మూలంగా దెబ్బతిన్న కాలేయం ఎందుకు తిరిగి కోలుకోవటం లేదో స్పష్టంగా గుర్తించారు. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న కాలేయ కణాలు పరిపక్వ, పిండ దశల్లోకి మారుతుంటాయి. పరిపక్వ దశలో పోషకాలను సంగ్రహించటం, విషతుల్యాలను తొలగించటం వంటి పనులు చేస్తాయి. పిండ దశలో కొత్త కణాలు ఏర్పడి, దెబ్బతిన్న కణాలు భర్తీ అవుతాయి.అయితే మద్యం మూలంగా కాలేయం దెబ్బతిన్నవారిలో ఈ కణాల దశలు మార్పును నిర్దేశించే ప్రక్రియ (ఆర్ఎన్ఏ స్ప్లయిసింగ్) అస్తవ్యస్తమవుతున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో కాలేయ కణాలు పరిపక్వ దశ నుంచి పిండ దశలోకి మారటానికి బదులు మధ్యస్థ దశలో చిక్కుకుపోతున్నాయి. ఫలితంగా తిరిగి పూర్తిగా పునరుత్తేజం కాలేకపోతున్నాయి. మంచి విషయం ఏంటంటే- ఆర్ఎన్ఏ స్ప్లయిసింగ్ ప్రక్రియను పునరుద్ధరించే చికిత్స ఇప్పటికే అందుబాటులో ఉండటం. వెన్నెముక కండర క్షీణత చికిత్సలో దీన్ని వాడుతున్నారు. అందుకే దీన్ని దెబ్బతిన్న కాలేయంలో మరమ్మతు ప్రక్రియ తిరిగి మొదలు కావటానికి ఉపయోగపడుతుందో లేదో తెలుసుకోవటం మీదా శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. ఇవి ఫలిస్తే ప్రాణాంతక కాలేయజబ్బుకు కొత్త చికిత్సల రూపకల్పనకు దారితీయగలదని, ఎంతోమంది ప్రాణాలను కాపాడగలవని ఆశిస్తున్నారు.



# రక్తనాళాల్లో పూడికలు రాకుండా ఉండాలా?
# ఈ 5 పానీయాలు మీ కోసమే!

**ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మరణాలకు గుండె జబ్బులే కారణం**
**ధమనుల్లో కొవ్వు పేరుకుపోవడమే గుండెపోటుకు ప్రధాన హేతువు**
**కొన్ని సహజ పానీయాలతో ధమనుల్లో పూడికను నివారించవచ్చు**
**గ్రీన్ టీ, దానిమ్మ రసం, బీట్‌రూట్ జ్యూస్ గుండెకు ఎంతో మేలు**
**ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు ఈ పానీయాలు తీసుకోవాలి**
**ఇవి కేవలం నివారణకే, ఇప్పటికే ఉన్న సమస్యలకు వైద్యులను సంప్రదించాలి**

ఆధునిక జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బుల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ మహమ్మారి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. గుండె జబ్బులకు ప్రధాన కారణాల్లో ఒకటి ధమనుల్లో (ఆర్టరీలలో) 'ప్లాక్' పేరుకుపోవడం. ఈ కొవ్వు పదార్థాలు రక్త ప్రసరణకు అడ్డుగోడగా మారి, గుండెపోటు వంటి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తాయి.అయితే, జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ముప్పును చాలా వరకు నివారించవచ్చు. బరువును అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం చాలా ముఖ్యం. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన సహజ పానీయాలు కూడా ధమనుల్లో ప్లాక్ ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఒక ముఖ్యమైన విషయం గమనించాలి. ఈ పానీయాలు రక్తనాళాల్లో కొత్తగా ప్లాక్ ఏర్పడకుండా నివారిస్తాయే తప్ప, ఇప్పటికే పేరుకుపోయిన కొవ్వును తొలగించలేవు.

**1. గ్రీన్ టీ**

గ్రీన్ టీలో 'కాటెకిన్స్' అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ (%ాణూ%) స్థాయిలను తగ్గించి, ఆక్సిడేటివ్ ఒత్తిడిని నియంత్రిస్తాయి. తద్వారా ధమనుల్లో ప్లాక్ ఏర్పడటాన్ని అడ్డుకుంటాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×ఎ%) పరిశోధన ప్రకారం, రోజూ 2-3 కప్పుల గ్రీన్ టీ తాగడం వల్ల రక్తనాళాల పనితీరు మెరుగుపడి, రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మంచి ఫలితాల కోసం చక్కెర లేకుండా తాగడం ఉత్తమం.

**2. దానిమ్మ రసం**

గుండె ఆరోగ్యానికి దానిమ్మ ఒక వరం లాంటిది. దీని రసంలో ఉండే ప్యూనికలగిన్స్, యాంథోసైయనిన్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలను వాపు, ఇతర రుగ్మతల నుంచి కాపాడతాయి. సైన్స్‌డైరెక్ట్ పరిశోధనల ప్రకారం, రోజూ ఒక కప్పు దానిమ్మ రసం తాగడం వల్ల ధమనుల్లో ప్లాక్ వృద్ధిని నివారించవచ్చు. కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్‌ను అడ్డుకోవడం ద్వారా ఇది గుండెకు రక్షణ కల్పిస్తుంది.

**3. బీట్‌రూట్ రసం**

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారతాయి. ఈ నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉండి, ధమనులు గట్టిపడకుండా ఉంటాయి. రోజూ బీట్‌రూట్ రసం తాగడం వల్ల కొలెస్ట్రాల్ జీవక్రియ కూడా మెరుగుపడుతుంది.

**4. పసుపు పాలు**

పసుపులో ఉండే 'కుర్కుమిన్' అనే సమ్మేళనానికి అద్భుతమైన యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ధమనుల్లోని ప్లాక్‌ను స్థిరంగా ఉంచి, అది దెబ్బతినకుండా చూస్తుంది. పసుపు పాలలో చిటికెడు నల్ల మిరియాల పొడి కలుపుకుని తాగితే, శరీరం కుర్కుమిన్‌ను సులభంగా గ్రహిస్తుందని %ూవీజ% పరిశోధనలు చెబుతున్నాయి. ఇది ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి గుండెను కాపాడుతుంది.

**5. మందార టీ (హిబిస్కస్ టీ)**

మందార పువ్వులతో చేసే ఈ టీలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తపోటును, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. మందార టీలోని యాంథోసైయనిన్స్ సహజంగా నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచి రక్త ప్రసరణను సులభతరం చేస్తాయి.

# రోజూ పైనాపిల్ తింటున్నారా? మీ శరీరంలో జరిగే అద్భుత మార్పులివే!

**జీర్ణశక్తి నుంచి గుండె ఆరోగ్యం వరకు.. పైనాపిల్‌తో అన్నీ!**
**రోజూ ఓ ముక్క పైనాపిల్.. ఆరోగ్యానికి తిరుగులేని భరోసా**
**మీ డైట్‌లో పైనాపిల్.. నిత్య యవ్వనానికి, ఆరోగ్యానికి కీలకం**



చూడగానే నోరూరించే పైనాపిల్ పండు కేవలం రుచికి మాత్రమే పరిమితం కాదు. దాని వెనుక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. రోజూ కొద్ది మోతాదులో పైనాపిల్ తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడటం నుంచి రోగనిరోధక శక్తి పెరగడం వరకు మన శరీరంలో అనేక సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ పండును మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం.

**జీర్ణవ్యవస్థకు మేలు:**

భోజనం తర్వాత కడుపు భారంగా అనిపించే వారికి పైనాపిల్ ఒక మంచి మిత్రుడిలా పనిచేస్తుంది. ఇందులో ఉండే "బ్రోమెలైన్" అనే ఎంజైమ్ ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. బయో రిసోర్స్ టెక్నాలజీ రిపోర్ట్స్ ప్రకారం, ఈ ఎంజైమ్ పోషకాలను శరీరం గ్రహించేలా ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్ కడుపు ఉబ్బరం తగ్గించి, జీర్ణవ్యవస్థను సమతుల్యంగా ఉంచుతుంది.

**పెరిగే రోగనిరోధక శక్తి:**

పైనాపిల్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఒక కప్పు పైనాపిల్ ముక్కలు మన రోజువారీ విటమిన్ సి అవసరంలో సగానికి పైగా అందిస్తాయి. ఇది రోగనిరోధక కణాలను బలోపేతం చేస్తుంది. అలాగే, బ్రోమెలైన్ శ్లేష్మాన్ని తగ్గించి, జలుబు లేదా అలర్జీల సమయంలో ఉపశమనాన్ని కలిగిస్తుందని తాజా పరిశోధనలు చెబుతున్నాయి.

**చర్మ సౌందర్యం, బరువు నియంత్రణ:**

క్రమం తప్పకుండా పైనాపిల్ తినడం వల్ల కొన్ని వారాల్లోనే మీ చర్మంలో తేడాను గమనించవచ్చు. ఇందులోని విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని బిగుతుగా, మృదువుగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు చర్మంపై ముడతలు, మచ్చలను నివారిస్తాయి. అధిక నీటిశాతం, ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని కలిగించి, బరువు నియంత్రణకు దోహదపడతాయి. తక్కువ కేలరీలు ఉండటం వల్ల తియ్యటి పదార్థాలు తినాలనే కోరికను ఇది తగ్గిస్తుంది.

**వాపులు, కండరాల నొప్పులకు చెక్:**

పైనాపిల్‌లోని బ్రోమెలైన్‌కు వాపులను తగ్గించే గుణం ఉంది. వ్యాయామం తర్వాత కలిగే కండరాల నొప్పులు, వాపుల నుంచి ఇది ఉపశమనం కలిగిస్తుంది. శరీర అలసటను తగ్గించి, త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**ఎప్పుడు, ఎంత తినాలి?:**

పైనాపిల్‌ను ఉదయం లేదా మధ్యాహ్నం పూట తినడం ఉత్తమమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. భోజనం తర్వాత తింటే జీర్ణక్రియకు మరింత సహాయపడుతుంది. అయితే, రాత్రిపూట దీనికి దూరంగా ఉండటం మంచిది. రోజుకు 100 గ్రాముల పైనాపిల్ (కొన్ని ముక్కలు) తినడం ఆరోగ్యానికి శ్రేయస్కరం.

**ఎవరు జాగ్రత్తగా ఉండాలి?**

యాసిడ్ రిఫ్లక్స్, అల్సర్లు ఉన్నవారు పైనాపిల్‌కు దూరంగా ఉండాలి. దీనిలోని ఆమ్లత్వం ఎసిడిటీ సమస్యను పెంచవచ్చు. అలాగే, మధుమేహం ఉన్నవారు వైద్యుల సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి. చిన్న చిన్న ఆరోగ్యకరమైన అలవాట్లే దీర్ఘకాలంలో మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ కొన్ని పైనాపిల్ ముక్కలు తినడం అలాంటి ఒక మంచి అలవాటు.



# నా విషయంలో అనుకున్నదాని కంటే ఎక్కువే జరిగింది

ఎవరి



జీవితం ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చెప్పలేం. లైఫ్ లో ఏదీ ప్లాన్ చేసి రాదు అని అంటోంది మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్. జీవితం ఊహించని మలుపులు తీసుకుంటుందని, అది మనల్ని ఎవరూ ఊహించని ప్రదేశాలకు తీసుకెళుతుందని చెప్పింది. తన కెరీర్ విషయంలో తన ఇమాజినేషన్ కు మించి జరిగిందని ఆమె కొత్త సినిమా బైసన్ ప్రమోషన్స్ లో భాగంగా ఓ సందర్భంలో తెలిపింది.అవును, కరక్టే ఆమె విషయంలో అదే జరిగింది. ఒక్కటైనా మంచి సినిమాలో నటించాలని కెరీర్ ప్రారంభించిన ఆమెకు, గడిచిన 10ఏళ్లలో అనేక మంచి క్యారెక్టర్లు పడ్డాయి. ఈ ఒక్క ఏడాదిలోనే అనుపమ కీలక పాత్ర పోషించిన డ్రాగన్, జానకీ వర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ, పరదా, కిష్కిందపురి సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. ఈ నాలుగు సినిమాలు నాలుగు విభిన్న కథలు. నాలుగింట్లో అనుపమ నాలుగు వైవిధ్యమైన రోల్స్ చేసింది.ఇక ఈ ఏడాది ఆమె ఐదో సినిమా కూడా రానుంది. ఆమె హీరోయిన్ గా– చియన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ హీరోగా నటించిన బైసన్ రేపు థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలో సినిమా గురించి పలు విషయాలు అనుపమ షేర్ చేసుకుంది. ఈ నేపథ్యంలోనే విధి గురించి అనుపమ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఈ సినిమా డైరెక్టర్ మారి సెల్వరాజ్ తో గతంలో పెరియేరుమ్ పేరుమాల్ అనే తమిళ సినిమా మిస్ చేసుకుంది. దీంతో అనుపమ కొన్నేళ్లుగా నిరాశ చెందింది.ఆయనతో పని చేసే అవకాశం మళ్లీ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసిందట. అలా కొన్నేళ్లకు మళ్లీ అదే డైరెక్టర్ తో బైసన్ లో నటించే ఛాన్స్ దక్కించుకుంది. ఈ విషయం గురించి మాట్లాడుతూ.. నేను ప్రేమమ్ చేసినప్పుడు, నాకు సినిమా గురించి ఏమీ తెలియదు. ప్రతిదీ కొత్తగా, ఏదో మాయాజాలంగా అనిపించింది. ఇప్పుడు పదేళ్ల తర్వాత, బైసన్ ఫొటో షూట్ సమయంలో నేను మళ్లీ అలాగే ఫీల్ అయ్యాను. అని అనుపమ చెప్పింది. అని తన పదేళ్ల కెరీర్ ను సింపుల్ గా వివరించింది.కాగా, ఇప్పుడు ఆమె కొత్త సినిమా బైసన్ విడుదలకు రెడీ అయ్యింది. రేపే థియేటర్లలోకి వస్తున్నా.. అనుమలో ఎలాంటి ఆందోళన, భయం కనిపించడం లేదు. ఆమె ప్రశాంతంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అతిగా ఆలోచించడం లేదు. ఫలితం ఏదైనా స్వీకరించడానికి రెడీ అన్నట్లు కనిపించింది. ఆ క్రంలోనే విధి తనను ఊహకు మించి ఉన్నత శిఖరాల్లోకి తీసుకెళ్లిందని చెప్పింది.



# మాస్ రాజా మళ్లీ అదే సెంటిమెంట్ రిపీట్!



మాస్ రాజా రవితేజ నటించిన %–%మాస్ జాతర%–% రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. మరో మూడు రోజుల్లో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. రాజా అభిమానులు రిలీజ్ గడియలు కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి బజ్ నెలకొంది. ఈసారి హిట్ కొట్టడం ఖాయమంటూ అభిమాను లు ధీమాగా ఉన్నారు. రవితేజ మాస్ యాంగిల్ ని కాస్త కొత్తగా చూపిస్తే చాలు బొమ్మ హిట్ ఖాయమే. అదే ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. వరుస పరాజయాల నేపథ్యంలో రిలీజ్ అవుతున్న చిత్రం కావడంతో రాజాకి కూడా ఈ విజయం కీలకమైందిగా మారింది.

**హిట్..ఫ్లాప్ ల మధ్యలో హీరో:**

అయితే హిట్...ఫ్లాప్ విషయంలో రవితేజకు ఇక్కడ మళ్లీ పాత సెంటిమెంట్ రిపీట్ అవ్వాలి. లేదంటే కథ మళ్లీ కంచికే. మరి ఏంటా సెంటిమెంట్? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. %–%రాజా దిగ్రేట్%–% తర్వాత తర్వాత రవితేజకు వరుసగా నాలుగు ఫ్లాప్ లు పడ్డాయి. %–%టచ్ చేసి చూడు%–, –%నేల టికెట్టు%–, –%అమర్ అక్బర్ ఆంటోనీ%–, –%డిస్కోరాజా%–% నాలుగు సినిమాలు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయి బాక్సాఫీస్ వద్ద చతికిల పడినవే. ఆ తర్వాత మళ్లీ %–%క్రాక్%–% విజయంతో పట్టాలెక్కాడు. ఈ సక్సెస్ తో మరిన్ని విజయాలు అందుకుంటాడు? అనుకుంటే మళ్లీ పరాభవాలు తప్పలేదు.

**మాస్ జాతర హిట్ కు అవకాశాలు:**

ఖిలాడీ – రామారావు – రూపంలో రెండు ఫ్లాప్ లు ఎదురయ్యాయి. కానీ ఆ వెంటనే మళ్లీ %–%ధమాకా%–% విజయంతో అదే ఏడాది బౌన్స్ అయ్యాడు. ఈసారైనా ఆ సక్సస్ స్పూర్తితో జాగ్రత్త పడతాడు అనుకుంటే? మళ్లీ నాలుగు డిజాస్టర్లు తప్పలేదు. %–%రావణాసుర%–, –%టైగర్ నాగేశ్వరరావు%–, –% ఈగల్%–, –%మిస్టర్ బచ్చన్%–% రూపంలో వరుస ఫ్లాప్ లు చూసాడు. వరుస ఫ్లాప్ ల తర్వాత హిట్ పడటం అన్నది రవితేజ సెంటిమెంట్ కోణంలో చూస్తే %–%మాస్ జాతర%–% బ్లాక్ బస్టర్ అవ్వాలి. ఐదవ ఫ్లాప్ కు ఛాన్స్ ఇవ్వకూడదు. లేదంటే ఆర్డర్ మారుతున్నట్లే అవుతుంది.

**వెకేషన్లకు దూరంగా మాస్ రాజా:**

ప్రస్తుతం రవితేజ చేతిలో కొత్త ప్రాజెక్ట్ లు కూడా ఏవీ కమిట్ అవ్వలేదు. ఈ సినిమా రిలీజ్ తర్వాత కొత్త సినిమాల విషయంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొంత కాలంగా విరామం లేకుండా సినిమాలు చేస్తున్నారు. దీంతో గ్యాప్ కూడా అనివార్యమైందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా రవితేజ వెకేషన్లకు వెళ్లడం చాలా రేర్. సినిమాలు చేయడం...హైదరాబాద్ లో ఉండటం తప్ప స్నేహితులతో చిలౌట్ అవ్వడం పెద్దగా కనిపించదు. మరి %–%మాస్ జాతర%–% రిలీజ్ తర్వాత కొత్తగా మరేదైనా ప్లాన్ చేస్తున్నారా? అన్నది తెలియాలి.